

నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY వసంతాల అక్షరోద్యమం 2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 26-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 52 రూ॥ 6.00


## నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ నాయకుల బాగోతాలు ఎపిసోడ్-1




## అస్మదీయులే అసలు దొంగలు!?

# కామారెడ్డిలో కారును ముంచింది గంపేనా!?

- అపోహలు అనర్థాలకు దారితీస్తాయని చెప్పడానికి కామారెడ్డి నిదర్శనం.
- చరిత్ర లో పగవాడికి కంటే పక్కనున్న వారే వెన్నుపోటు పొడుస్తారనే దానికి నిదర్శనం.




D Pac solutions






- సీఎం. రేవంత్ రెడ్డి పోటీ చేయడంతో ప్రచారం మానుకున్న గోవర్ధన్?
- పార్టీ ఇచ్చిన ఫండ్ కూడా ఖర్చు చేయలేదని నాయకుల ఆగ్రహం?
- బహిరంగానే అప్పుడే నిలదీసిన కార్యకర్తలు?
- ఆ విషయాలు వెలుగులోకి రాకుండా జాగ్రత్త పడిన గోవర్ధన్?




- కామారెడ్డి నుంచి కేసీఆర్ గెలిస్తే తన చేతుల్లోంచి కామారెడ్డి పోతుందని బయపడిన గంప గోవర్ధన్?
- మళ్ళీ ఎమ్మెల్యే గా జీవితంలో అవకాశం రాదని బయపడిన గోవర్ధన్?
- కేసీఆర్ గెలిస్తే ఆ సీటు కవితకు ఇస్తారని జరిగిన ప్రచారం?

- గంప వ్యవహారం తేడా కొడుతుందని అనుమాన పడిన పార్టీ క్యాడర్?
- వివాదాలు ముసిరితే మొదటికే మోసం వస్తుందేమో అని మౌనం వహించిన నాయకులు?
- పరోక్షంగా గంప బీజేపీకి సహకరించినట్లు అప్పట్లోనే పార్టీలో చర్చలు!

## "నేటిధాత్రి, డి ప్యాక్" సంయుక్త సర్వేలో నియోజకవర్గాల వారీగా "బీఆర్ఎస్" ఓటమిపై వెలుగు చూస్తున్న సంచలన నిజాలు వరుసగా మీ "నేటిధాత్రి"లో



- రేవంత్ రెడ్డి గెలిస్తే మళ్ళీ షబ్బీర్ అలీ తెరపైకి వచ్చే అవకాశం?
- ఉప ఎన్నికలో షబ్బీర్ గెలిస్తే రాజకీయంగా ఉపద్రవం?
- పదేళ్లు కామారెడ్డికి ఇతోధిక నిధులు ఇచ్చిన కేసీఆర్?
- బీఆర్ఎస్ నాయకులు కూడా స్వచ్ఛందంగా కామారెడ్డి అభివృద్ధికి సహకరించారు?
- అందరి నమ్మకాన్ని గంప వమ్ము చేశారాని చెప్పుకుంటున్న కార్యకర్తలు!

- ఏ రకంగా చూసినా భవిష్యత్తు అంధకారం?
- బీజేపీ గెలిచినా తన సీటు ఎప్పటికైనా పదిలం?
- అలా భవిష్యత్తు కోసం గంప ఆడిన రాజకీయం?
- పార్లమెంట్ ఎన్నికలలో కూడా బీజేపీ తో కొనసాగిన గంప స్నేహం?
- నిజానికి కామారెడ్డి లో బీఆర్ఎస్ ఎంతో బలంగా వుంది!
- గంప మూలంగానే కామారెడ్డి కమలం చేతిలోకి వెళ్ళిపోయింది!
- కేసీఆర్ ఓటమికి పరోక్ష కారణమైన గంప చేతిలోనే మళ్ళీ పార్టీ బాధ్యతలు!
- ఇంచార్జిగా గంప పార్టీ కోసం చేస్తున్నదేమి లేదు?
- మళ్ళీ ఈ సారి కూడా కెసిఆర్ పోటీ చేయాలని కోరుకుంటున్న ప్రజలు!
- లేదా కామారెడ్డిలో పార్టీ కోసం కష్ట పడుతున్న వారికి ఇంచార్జిగా ప్రకటించాలని కోరుతున్నారు!



- కవిత కు ఇస్తే ఇక జన్మలో తాను ఎమ్మెల్యే కానని ఆందోళన చెందిన గంప?
- గంపకు ఈ సారి టిక్కెట్ ఇచ్చినా గెలుపు కష్టమే అవుతుందని కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు?
- గంప కు కాకుండా ఇంకెవరికి టికెట్ ఇచ్చినా కారుకు ఎదురు ఉండదంటున్నారు!
- కామారెడ్డి మీద గులాబీ రెపరెపలాడుతుందని చెబుతున్నారు!
- ఒక్కసారి మోసం చేయడం అలవాటైన వాళ్ళు మళ్ళీ మోసం చేయరనే గ్యారెంటీ ఉండదు.

హైదరాబాద్, నేటిధాత్రి:

అవకాశ వాదలు లేకుండా రాజకీయాలుండవు. రాజకీయాల్లో అవకాశ వాదులు లేకుండా సాగవు. ఇవి రెండు పెనవేసుకున్న బంధాల లాంటవి. అందుకే ఎంత పెద్ద వ్యాకర్తలైనా

12 లో






నేటిధాత్రి ®
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY


మంగళవారం 26-05-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 52 రూ॥ 6.00


# అక్షర ప్రగతి పథంలో నేటిధాత్రి






పదునైన అక్షరం, చైతన్యవంతమైన భావం ఈ సమాజానికి అవసరమని, కలం, కాగితం చేత పట్టుకొని **"నేటిధాత్రి"** పత్రిక ప్రయాణం ప్రారంభించి **"22 వసంతాలు".**

తెలంగాణా ఉద్యమాన్ని తన భుజాల మీద మోస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగుతోంది. ఉద్యమం కోసం **"నేటిధాత్రి"** తనకు తాను సర్వస్వం త్యాగం చేసింది.

తెలంగాణా కోసం, ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం **"నేటిధాత్రి"** అక్షర పోరాటం ముందుండి చేసింది. ఇప్పుడు తెలంగాణ వికాసం కోసం సాగుతోంది. ప్రజా గొంతుకై నిటారుగా నిలబడుతోంది.

అందుకు **"నేటిధాత్రి"** కోసం ఎందరో **ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు, సన్నిహితులు, సమాజ సేవకులు, మేధావులు, వ్యాపారులు, అధికారులు** ఇలా అన్ని రంగాలకు చెందిన సేవాతత్పరులు చేయూతనందిస్తూ వచ్చారు. వాళ్లందరికీ అక్షరాభివందనాలు, కృతజ్ఞతలు.

ఈ మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని **"నేటిధాత్రి"** పత్రిక **22 వసంతాల** సందర్భంగా మీ అందరి సహాయ, సహకారాలతో మరింత ముందుకు సాగేలా ఆశీర్వదించాలని...

అక్షర వేడుకతో...


మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
CEO, నేటిధాత్రి9 TV
డైరెక్టర్, ధాత్రి గ్రూప్స్

మీ
**కట్టా రాఘవేందర్ రావు**
చీఫ్ ఎడిటర్ - నేటిధాత్రి
CEO, ధాత్రి గ్రూప్స్

# పెద్దమనుషులా ... గ్రామ బ్రోకర్లా!?

## “రాజీ” పేరుతో రేట్లు... “పెద్దమనుషితనం” పేరుతో పబ్బం!

## న్యాయం కాదు... నోట్ల కట్టలే తీర్పు చెబుతున్నాయా?



- గ్రామ గౌరవం పేరుతో భయ రాజకీయాలు?
- పంచాయతీకి పిలిచి... పరువు పేరుతో ఒత్తిళ్లు!
- ఎవరు ఎక్కువ ఇస్తే... వారిదే గెలుపా?
- నిజం ఓడిపోతోందా... డబ్బు గెలుస్తోందా?
- రాజీ టేబుల్ పై న్యాయం చనిపోతోందా?
- గ్రామాల్లో పెరుగుతున్న “అనధికార తీర్పుల” మాఫియా!
- “సమస్య పరిష్కారం” కాదు... “సెటిల్మెంట్ వ్యాపారం”!
- భయపెట్టి... ఒత్తిడి తెచ్చి... రాజీ పేరుతో వసూళ్లు?
- గ్రామాల్లో కొత్త ట్రెండ్: గొడవ కంటే పంచాయతీ ఖర్చే ఎక్కువ!
- ప్రజల మధ్య శాంతి కాదు... కొందరి చేతుల్లో శక్తి కేంద్రీకరణ?
- గ్రామ పెద్దల గౌరవాన్ని చెడగొడుతున్న కొందరి దందాలు!
- గ్రామ సమస్యలు పరిష్కారం కాదు... కొందరికి ఆదాయ మార్గమా?
- రెండు వైపుల నుంచి దండుకుని... చివరికి “మధ్యవర్తుల” మజా!
- చట్టం పక్కన... బట్టేబాషి పెద్దలే గ్రామ కోర్టులా?
- అమాయకుల బలహీనతలపై రాజీ వ్యాపారం!
- భూ తగాదా నుంచి కుటుంబ గొడవల వరకు... ప్రతి సమస్యలో “కమీషన్” కల్చర్?
- “మేమున్నాం” అంటూ ఎంట్రీ... చివరికి జేబులు ఖాళీ!

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాల్సిన కొందరు పెద్దమనుషులు... ఇప్పుడు సమస్యలనే ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నారా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు గ్రామానికి మార్గదర్శకులుగా ఉన్న పెద్దలు... ఇప్పుడు “పంచాయతీ బ్రోకర్లు”గా మారిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

చిన్న గొడవైనా... కుటుంబ వివాదమైనా... భూ తగాదాలైనా... “మేమున్నాం” అంటూ మధ్యలోకి దిగుతున్న కొందరు బట్టేబాషి పెద్దమనుషులు... చివరకు రాజీ పేరుతో రెండు వైపుల నుంచీ డబ్బులు గుంజుతున్నారనే ఆరోపణలు గ్రామాల్లో బహిరంగ చర్చకు వస్తున్నాయి.

### “న్యాయం” కాదు... “నోట్ల” పంచాయతీ?

ఎవరు ఎక్కువ ఇస్తే వారి వైపే తీర్పు తిరుగుతోందని గ్రామాల్లో ప్రజలు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. నిజం, ధర్మం, న్యాయం పక్కనపెట్టి... “ఎంత ఇచ్చారు?” అన్నదే కొందరి పంచాయతీల్లో ప్రమాణంగా మారిందనే విమర్శలు ఉన్నాయి.

### అమాయక ప్రజలే బలి

చట్టపరమైన అవగాహన లేక... పోలీస్ స్టేషన్, కోర్టు చుట్టూ తిరగలేమని భావించే గ్రామీణ ప్రజలు... ఈ పెద్దమనుషుల మాటనే చివరి నిర్ణయంగా తీసుకుంటున్నారు. అదే బలహీనతను కొందరు క్యాష్ చేసుకుంటున్నారు.

### గ్రామాల్లో పెరుగుతున్న “రాజీ వ్యాపారం”

- భూమి తగాదాలు
- కుటుంబ కలహాలు
- అప్పుల వివాదాలు
- ప్రేమ వ్యవహారాలు
- వారసత్వ గొడవలు

ఏ సమస్య వచ్చినా... “పంచాయతీ పెట్టాలి” అంటూ డబ్బు దందా నడుస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అధికార వ్యవస్థ ఎక్కడ?

చట్టపరమైన పరిష్కారాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే. కానీ గ్రామాల్లో జరుగుతున్న ఈ అనధికార పంచాయతీలపై పర్యవేక్షణ లేకపోవడంతో... కొందరు తమను తాము “గ్రామ న్యాయమూర్తులు”గా ప్రకటించుకుంటున్నారు.

### చివరికి...

గ్రామాల్లో గౌరవం పేరుతో భయాన్ని, రాజీ పేరుతో డబ్బును, పెద్దమనుషితనం పేరుతో ప్రభావాన్ని అమ్ముకునే పరిస్థితి మారాలి. పంచాయతీ అంటే ప్రజల సమస్యకు పరిష్కారం కావాలి గానీ... కొందరి పబ్బం గడిచే వేదిక కాకూడదు.

“గ్రామానికి పెద్దమనిషి అవసరం... కానీ ప్రజల బలహీనతలపై వ్యాపారం చేసే పెద్దమనుషులు కాదు!”

**జర్నలిస్ట్ దిలిప్ మరుపట్ల**
(రావణ్ మహారాజ్)
**9573943923**

# బతికుంటే సహాయం సున్నా

## చస్తే దక్కని కనీస మర్యాద

- వ్యక్తి మృతదేహాన్ని మోసుకెళ్లిన ఘటన దారుణం
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో పరిస్థితి చాలా దారుణంగా దిగజారిపోయిందని ఆరోపించారు. ఒక మృతదేహాన్ని కుటుంబ సభ్యులే భుజాలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

బతికి ఉన్నప్పుడు సహాయం లేకపోయినా, మరణానంతరం కనీస గౌరవం కూడా దక్కని పరిస్థితికి తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకెళ్లిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ఓ పోస్టు పెట్టారు. పేదల అంతిమయాత్ర కూడా గౌరవప్రదంగా సాగాలని కేసీఆర్ హయాంలో భావించి, మృతదేహాల తరలింపునకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు.

అదే మానవత్వం, అదే ప్రజల గౌరవాన్ని కాపాడే పాలన అని పేర్కొన్నారు.




ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని.. ప్రజలకు అవసరమైన కనీస వసతులను అందించడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. పోస్టర్లు, సభలు, పర్యటనలు, హెలికాప్టర్ల కోసం ప్రజల డబ్బును ఖర్చు చేస్తున్నారని, కానీ పేదలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నారని ఆగ్రహించారు. రాజకీయ కక్షసాధింపులు, విమర్శలు, ప్రచార హోరులోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమగ్నమైందని విమర్శించారు ప్రజల కష్టాలు, సమస్యలు ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో పాలన సాగిందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మార్పు ఇదేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ గౌరవాన్ని వీధుల్లోకి లాగడానికే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా..? అని నిలదీశారు. నాయకుల పాదయాత్రలకు విలాసవంతమైన బస్సులు, ప్రచారాలకు ప్రభుత్వ వనరులు ఉపయోగించే రేవంత్ రెడ్డి ప్రభుత్వం, పేదల అంతిమయాత్రకు కనీస గౌరవం ఇవ్వకపోవడం బాధాకరమని తెలిపారు. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం విషాదం మాత్రమే కాదని, తెలంగాణ సమాజాన్ని కుదిపేస్తున్న పరిస్థితికి నిదర్శనమని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఓ కుటుంబం తమ బంధువు మృతదేహాన్ని భుజాలపై మోసుకెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది. పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన కండె వెంకన్న (42) వడదెబ్బతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులు ఆయనను స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే పరీక్షించిన వైద్యులు వెంకన్న అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. తర్వాత మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రైవేటు వాహనం ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆస్పత్రి అధికారులు మార్చురీ వ్యాన్ ఏర్పాటు చేయాలని పలుమార్లు వేడుకున్నారు. రెండు గంటల పాటు ఎదురుచూసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చివరకు చేసేదేమీ లేక కండె వెంకన్న మృతదేహాన్ని బంధువులే భుజాలపై మోసుకుంటూ ఇంటికి తీసుకెళ్లారు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస సదుపాయాలు లేక ప్రజలు ఇలాంటి ఇబ్బందులు పడటం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించి కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

డెస్క్, నేటిధాత్రి:
భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పార పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండాగా ముందుకు తీసుకురావాలి. కానీ యువత ఎందుకో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జీ అంటూ వార్తలు వస్తున్నా.. గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను ప్రశ్నించడం లేదు.

కానీ “కాక్రోచ్ జనతా పార్టీ” పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకొచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు, దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి.

ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు.

అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో, ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకలు, పరాన్నజీవులు అన్నారో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లు బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది.

కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టీఐ కార్యకర్తల్లాగా సమాజంపై పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ సూర్యకాంత “బొద్దింకలు” పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి.

స్వాతంత్ర్యోద్యమ కాలంలోనూ, ఆ తరువాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాం గణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.

తెలంగాణ తొలి దశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కనపెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం.

నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ, ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేలాడుతున్నాయి.

ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారని విమర్శలు ఉన్నాయి. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ము చేశారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఇక గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా అసెంబ్లీల్లో ఉంటున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధి పోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతోంది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతోంది.

ఈ క్రమంలో జెన్‌జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే “కాక్రోచ్ జనతా పార్టీ”. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది.




అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండాగా నిలవడమే పెద్ద లోపంగా ఉందని వ్యాసంలో అభిప్రాయం వ్యక్తమవుతోంది.


దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించరాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయాల్సిందే. ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే.

నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించడం నేర్చుకున్నప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రశ్నించడం మంచిదే. అయితే అనేక అంశాలను ప్రశ్నించడం ఎజెండాగా చేసుకుంటే మంచిది. అంతేకానీ మరో రాజకీయ పార్టీ సృష్టించిన వేదిక ద్వారా చేయడం మాత్రం సరికాదు.


# హనుమకొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గా విష్ణు వర్ధన్ రెడ్డి ఎంపిక



హన్మకొండ, నేటిధాత్రి:
ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష ఎంపికలు నిర్వహించబడినవి. రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడి రామ్మోహన్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కైలాష్ యాదవ్ అబ్జర్వర్గా ఈ ఎలక్షన్లకు హాజరయ్యారు. హనుమకొండ జిల్లా నెట్ బాల అసోసియేషన్ అధ్యక్ష పదవికి డి. విష్ణు వర్ధన్ రెడ్డి , కార్యదర్శిగా సిహెచ్. సూర్య రావు ఎంపికైనట్లు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో సాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర నెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లిల్లీ ఫ్లోరెన్స్ మేడం, డి వై ఎస్ ఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



- ఘనంగా ప్రారంభమైన ‘మహిళా వారోత్సవాలు’
- పోషకాహార మేళా స్టాళ్లను పరిశీలించిన కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్మయి
- గర్భిణులు, బాలింతలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలి

రంగారెడ్డి జిల్లా, నేటిధాత్రి:
నాణ్యమైన పౌష్టికాహారాన్ని అలవాటు చేసుకోవడం ద్వారానే అనారోగ్య సమస్యల బారినపడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక’ 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ‘న్యూట్రిషన్ మిషన్ - మహిళా వారోత్సవాలు’ నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్మయితో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను కలెక్టర్ పరిశీలించి, ఆహార పదార్థాలను రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తోందని, క్షేత్రస్థాయిలో వీరికి పోషకాహారంపై అంగన్‌వాడీ టీచర్లు మరింత అవగాహన




కల్పించాలని సూచించారు. ప్రజలంతా సేంద్రీయ పద్ధతుల్లో పండించిన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ.. నాణ్యమైన ఆహార నియమాల ద్వారానే వ్యాధులను దూరం పెట్టవచ్చని పేర్కొన్నారు.

### ఆకట్టుకున్న ప్రదర్శనలు – వంటల పోటీలు

మహిళా వారోత్సవాల్లో భాగంగా తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలతో ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంది. జంక్ ఫుడ్ వల్ల జరిగే నష్టాలను చార్టుల ద్వారా వివరించారు. లబ్ధిదారులకు వంటల పోటీలు నిర్వహించి, విజేతలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. అలాగే వైద్య శాఖ సహకారంతో గర్భిణులు, కిశోర బాలికలకు ఉచితంగా రక్తహీనత పరీక్షలు చేసి, ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, అధికారులు శ్రీలత, సౌమ్య, శ్రీలక్ష్మి, అనిత, శాంతి కుమారి, సీడీపీఓలు, సూపర్‌వైజర్లు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

## : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



- కలెక్టర్‌కు వినతులు సమర్పించిన బాధితులు
- మొత్తం 101 ఫిర్యాదుల నమోదు

రంగారెడ్డి జిల్లా, నేటిధాత్రి:
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘ప్రజావాణి’ అర్జీలను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ (కలెక్టరేట్) సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో వచ్చిన ఫిర్యాదుదారులు కలెక్టర్‌ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఏ ఒక్కటీ పెండిం గ్‌లో పెట్టకుండా, ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధితు లకు న్యాయం చేయాలని అధికారు లను ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.



### అందిన 101 దరఖాస్తులు

ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 101 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో అత్యధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి 37 ఫిర్యాదులు రాగా, మిగిలిన ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు నమోదయ్యాయి. ఆయా శాఖల అధికారులు ఈ అర్జీలను గడువులోగా పరిష్కరించాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి (స్థానిక సంస్థలు), వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వేరోస్ విక్టరీ డే



**పరకాల, నేటిధాత్రి:** జై భీమ్,జై స్వేరోస్ నినాదాలతో సోమవారం పరకాల మండల కేంద్రంలోని గణపతి డిగ్రీ కళాశాలలో స్వేరోస్ ఇంటర్నేషనల్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్వేరోస్ విక్టరీ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనంకొండ జిల్లా స్వేరోస్ అధ్యక్షుడు మంద మనోజ్ స్వేరో అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ 2014 మే 25న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో చదివిన మలావత్ పూర్ణ,సాధనపల్లి ఆనంద్‌లు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించిన విషయాన్ని గుర్తు చేశారు. అతి పిన్న వయసులోనే ఈ ఘనత సాధించడం ద్వారా పేద,బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు సరైన అవకాశాలు కల్పిస్తే వారు దేశానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారనే విషయాన్ని నిరూపించారని పేర్కొన్నారు. సంక్షేమ గురుకులాల ద్వారా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. స్వేరోస్ ఉద్యమం,విద్య,స్వాభిమానం,సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొచ్చు రాజు స్వేరో,కోడెపాక సనత్ స్వేరో,పోతుగంటి అర్జున్ స్వేరోతో పాటు స్వేరో అనుబంధ సంఘాల నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లువేగంగా చేయాలి

## అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలి....జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్....ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్.....



**సిరిసిల్ల, నేటిధాత్రి:** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ శరవేగంగా పూర్తి చేయాలని, అన్ లోడింగ్ లో జాప్యం కాకుండా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అన్ లోడింగ్ వేగవంతం చేయడం, గోదాంలలో నిల్వ చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పరిస్థితులు, ధాన్యం నిల్వ సామర్థ్యం వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ చేయాలని, నిరంతరం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లులకు టార్గెట్ ఇవ్వాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని సూచించారు. రైస్ మిల్లులు, గోదాంలు, అపెరల్ పార్క్ లో హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న కేంద్రాల్లో కొనుగోళ్లు మరింత వేగవంతం చేసి.. పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని, కేంద్రాల వారీగా ఎన్ని గన్నీ బ్యాగులు అవసరం ఉన్నాయో ముందే తెలుసుకుని, సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. తూకం వేసిన ధాన్యం బస్తాలు తరలించేందుకు సరిపడా వాహనాలను సమకూర్చాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు ఈ దిశగా వాహనాలు సమకూర్చేలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

# కాలేశ్వరం కు భారీగా తరలివచ్చిన భక్తులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** సరస్వతి అంత్య పుష్కరాల ఐదో రోజు సందర్భంగా కాళేశ్వరానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పుణ్యనదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పుష్కర



ఘాట్ల వద్ద భక్తుల రద్దీ కొనసాగుతున్నప్పటికీ, ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భక్తులకు తాగునీరు, శానిటేషన్, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అలాగే భక్తులు సహకరించి, అధికారులు సూచనలు పాటిస్తూ పుష్కర స్నానాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏదేని అస్వస్థతకు గురైతే వెంటనే 108, అత్యవసర వైద్య సేవల కేంద్రాల్లో వైద్య సేవలు తీసుకోవాలని తెలిపారు.

# పాక్స్ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో పాక్స్. సొసైటీ ఆధ్వర్యంలో. పాక్స్ చైర్మన్ భాస్కర్ గౌడ్ జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలిలో ఉన్న నత్రజని నెలలో ఫిక్స్ చేయడం నీలో ఒక భూసారని పెంచడం అధిక సమస్యలు ఇంతవరకు తగ్గించుకోవడం జరుగుతుందని. సొసైటీ ఆధ్వర్యంలోని రైతులందరూ విత్తనాలుతో పంటలు పండించుకోవాలని రైతులు అధిక దిగుబడులు పొందాలని సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో. పాక్స్. చైర్మన్ భాస్కర్ గౌడ్..ూజుూ. గౌతమి. జజుూ. కిషోర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జిగా నరేష్ నేత నియామకం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలి. నరేష్ నేత పిలుపునిచ్చారు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన నరేష్ నేతను తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జిగా నరేష్ నేతను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామీద నమ్మకంతో భూపాలపల్లి జిల్లా ఇన్చార్జిగా నియమించిన టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను జిల్లాలో ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ గద్దెల నిర్మాణం చేస్తాను అలాగే కార్యకర్తలను మరింత మంది పార్టీలో చేరేలా కృషి చేస్తాను పార్టీ నిర్మాణం కోసం నా వంతు సహాయ సహకారాలు అందిస్తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు

# సమ్మరైనా..సమయమేదైనా..తెగ్గేదేలే!

## మండే ఎండలోనూ పరకాలలో చాయ దుకాణాల్లో జనం రద్దీ




**పరకాల, నేటిధాత్రి:** వేసవి ఎండలు భగ్గుమంటున్నా పరకాల పట్టణంలో చాయ ప్రేమికుల సందడి మాత్రం ఏమాత్రం తగ్గడం లేదు. ఉదయం సూర్యుడు ఉదయించినప్పటి నుంచే వేడి తీవ్రత పెరుగుతున్నా,పట్టణంలోని చాయ దుకాణాలు మాత్రం ఎప్పటిలాగే జనంతో కిటకిటలాడుతున్నాయి. ఉష్ణోగ్రతలు 40 నుంచి 46 డిగ్రీల వరకు నమోదవుతున్న వేళ కూడా ప్రజలు చాయ దుకాణాల వద్దకు చేరుకుని వేడి



వేడి చాయను ఆస్వాదిస్తున్నారు. సాధారణంగా ఎండాకాలంలో ప్రజలు చల్లని పానీయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని భావించినప్పటికీ,పరకాలలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. చల్లని డ్రింక్స్, జ్యూసులు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఇంకా చాయనే తమ మొదటి ఎంపికగా భావిస్తున్నారు. ఉదయం పనులకు వెళ్లే కార్మికులు,ఉద్యోగులు,ఆటో డ్రైవర్లు,వ్యాపారులు,యువకులు రోజును చాయతోనే ప్రారంభిస్తున్నారు. ఇక మండే ఎండ వేడిని తట్టుకోలేక ఓ వృద్ధుడు తలపై తువాలు చుట్టుకొని చాయ తాగుతున్న దృశ్యం అందరినీ ఆకట్టుకుంది. చెమటలు కారుతున్నా చేతిలో చాయ కప్పుతో కూర్చొని నెమ్మదిగా టీ ఆస్వాదించడం అక్కడి వారిని ఆలోచింపజేసింది. ఎండ ఎంత తీవ్రంగా ఉన్నా ఒక కప్పు చాయ తాగితేనే కాస్త ఉపశమనం లభిస్తుందని పలువురు చాయ ప్రియులు చెబుతున్నారు. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ కొంతసేపు నీడలో నిలబడి అయినా చాయ తాగుతూ కనిపిస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్,మార్కెట్ ప్రాంతం,ప్రధాన కూడళ్లు,కార్యాలయాల సమీపంలోని చాయ దుకాణాల వద్ద ఉదయం మరియు సాయంత్రం వేళల్లో అధిక రద్దీకనిపిస్తోంది. కొందరు స్నేహితులతో కలిసి చాయ తాగుతూ రాజకీయాలు,క్రికెట్,స్థానిక విషయాలపై చర్చలు జరుపుతుండగా,మరికొందరు పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి చాయను ఆశ్రయిస్తున్నారు. చాయ దుకాణాల నిర్వాహకులు కూడా వేసవి కాలంలో వ్యాపారం తగ్గుతుందని భావించినప్పటికీ,ప్రస్తుతం ఆశించిన విధంగానే వినియోగదారులు వస్తున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు,సాయంత్రం 4 గంటల తర్వాత చాయ దుకాణాల వద్ద రద్దీగా ఉంటుందని తెలిపారు. ఎండ ఎంత ఉన్నా ఒక కప్పు చాయ తాగితేనే ఉత్సాహంగా ఉంటుందని అలసట తగ్గి శరీరానికి కాస్త ఉపశమనం లభించినట్టుగా అనిపిస్తుందని పలువురు చాయ ప్రేమికులు చెబుతున్నారు. కొందరు అయితే రోజుకు మూడు నుంచి నాలుగు సార్లు చాయ తాగకుండా ఉండలేమని అంటున్నారు. ఇక మండే ఎండల మధ్య వేడి చాయ తాగుతున్న ప్రజలను చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నప్పటికీ,పరకాలలో మాత్రం "చాయంటే చాయే" అన్నట్టుగా పరిస్థితి కనిపిస్తోంది. వేసవి తీవ్రత ఎంత పెరిగినా చాయపై ప్రేమ మాత్రం తగ్గడం లేదని ఈ దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి.

# జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన నాయకులు...



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి( కేడి సీఎంఎస్). జిల్లెల్ల సొసైటీ పరిధిలోని రైతులకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీలుగు విత్తనాలపై 50% రాయితీ ఉంటుందని. తంగళ్ళపల్లి.( KDCMC). జిల్లెల్ల సొసైటీలో అందుబాటులో ఉన్నాయని. గాలిలో ఉన్న నత్రజని. నెలలో ఫిక్స్ చేయడం. నెల యొక్క భూసారని పెంచడం. అధిక సమన్యను కొంత వరకు తగ్గించుకోవడం. జరుగుతుందని అలాగే. తంగళ్ళపల్లి. తాడూరు. కస్బే కట్కూరు .నేరెళ్ల .రైతు వేదికలో (AEO.) పర్మిట్లు జనరేట్ చేపించుకొని ఆ పర్మిట్ నెంబర్లలో సంబంధించిన షాప్ లలో జీలుగు తీసుకోగలరని. ఒక బస్తా .30. కిలో.ల. బస్తా రెండు ఎకరాలకు సరిపోతుందని ఒక బస్తా బరువు .30. కిలోలు ఉంటుందని. ఒక బస్తా ధర 2452.50. కావున రైతులందరూ. ఆధార్ కార్డు జిరాక్స్. పట్టాదార్ పాస్ బుక్. జత చేసి విచ్చేసి ఇట్టి అవకాశం రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజశీ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. నాయకులు లింగాల భూపతి. సుద్దాల కర్ణాకర్. ఎడమల హనుమంత్ రెడ్డి. మచ్చ శ్రీనివాస్. ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి. ప్రణయ్ అగ్రికల్చర్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణులకు రక్తహీనత పరీక్షలు




ప్రజా పాలన ప్రగతి నివేదికలో భాగంగా వైద్య శిబిరం

**నర్సంపేట, నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నర్సంపేట ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గైనిక్ విభాగాధిపతి డాక్టర్ నిర్మల, ఐసీడీఎస్ ఏసీడీపీవో జ్యోతి మాట్లాడారు. కిశోర బాలికల నుంచే ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేయించుకుంటే హెచ్‌బీ శాతం తెలుస్తుందని, రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణిగా నిర్ధారణ అయిన వెంటనే హెచ్‌బీ తక్కువగా ఉన్నవారు విటమిన్ ఎ, ఐరన్ ఎక్కువగా ఉండే మునగాకు, అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకుంటే రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు. కృత్రిమంగా రక్తం ఎక్కించుకునే బదులు ఆహారంతోనే రక్తహీనతను అధిగమించాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తుందని, అందుకే సమతుల ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పాలు, గుడ్డు, ఒకపూట భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



కార్యక్రమంలో డాక్టర్ నిర్మల, ఏసీడీపీవో జ్యోతి, పర్యవేక్షకురాలు అరుణ, డాక్టర్ సింధూర, డాక్టర్ కళ్యాణి ఆర్ఎంవో, డాక్టర్ నవీన్ ఆర్ఎంవో, డాక్టర్ భార్గవ్, డాక్టర్ శ్రవణ్‌కుమార్, డాక్టర్ అలేఖ్య, ఆరోగ్య పర్యవేక్షకురాలు సరోజన, నర్సింగ్ అధికారులు, ఏఎన్ఎంలు, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఐకేపీ సీఎల్ఆర్‌పీలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ పోలీస్ డిఐజి ఆర్ ఎస్ ప్రవీణ్ మాజీ ఎమ్మెల్యే రావులకు

## సురవరం ప్రతాప్ రెడ్డి జయంతి వేడుకల ఆహ్వానం అందజేసిన శంకర్ గౌడ్



**వనపర్తి, నేటిధాత్రి:** సురవరం ప్రతాప్ రెడ్డి 130 వ జయంతి వేడుకలు ఈనెల 28 న జేరుగ నున్న సందర్భంగా రిటైర్డ్ పోలీస్ డిఐజి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ని ఆహ్వానిశీచామని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు ఈసమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రచించిన మన కల నిజం పుస్తక ఆవిష్కరణ ఉంటుందని సహస్ర చంద్రోద్యం సందర్చించినా కవులకు సన్మానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు ,తెలంగాణ ఉద్యమ కారులు,ప్రముఖ విస్లేషకులు ప్రకాష్ పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కవులు కళాకారులు అధిక సంఖ్య లో పాల్గొనాలని కొరారు రిటర్డ్ డి ఐ జి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసిన వారి లో పవన్ గౌడ్ సాయి పృథివి ఉన్నారని శంకర్ గౌడ్ తెలిపారు.

# గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కాకుండా ముందస్తు చర్యలు

**నర్సంపేట, నేటిధాత్రి:** గ్రామంలోని ఇండ్లలో ఎలక్ట్రికల్ ద్వారా వినియోగించుకుని వస్తువులకు షార్ట్ సర్క్యూట్ కాకుండా ఉండేందుకు గాను నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీర వస్త్రం నాయక్ ముందస్తు జాగ్రత్తలు పడ్డారు. గ్రామంలో ప్రజలు గృహాలలో వినియోగించుకున్న విద్యుత్ మోతాదులో వచ్చే విధంగా చంద్రయ్యపల్లి, బుచ్చి నాయక్ తండలో ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉన్న




ఎర్తులు నీటిని పోయించారు. ట్రాన్స్ఫార్మర్ల ఎర్తులు వద్ద సరిపడ నీరు పోయడం ద్వారా విద్యుత్ సరఫరా మోతాదును మించి ఉండదని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విద్యుత్ హెల్పర్ భూషనబోయిన రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లయ్య, ప్రజా ప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పుష్కరాలకు నర్సంపేట నుంచి ప్రత్యేక బస్సులు



**నర్సంపేట, నేటిధాత్రి:** కాళేశ్వరం అంత్య పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం నర్సంపేట డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మీ తెలిపారు. బస్సులు ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు, 7 గంటలకు నర్సంపేట నుంచి బయలుదేరుతాయి. పెద్దలకు టికెట్ ధర రూ.330, పిల్లలకు రూ.190గా నిర్ణయించారు. భక్తులు ప్రత్యేక బస్సు సదుపాయాన్ని వినియోగించుకుని సౌకర్యవంతంగా ప్రయాణించాలని డిపో మేనేజర్ కోరారు.

# ప్రభుత్వ విప్ పెళ్లిరోజు సందర్భంగా అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెళ్లిరోజు సందర్భంగా అనాథాశ్రమంలో పండ్లు పంచిన కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీ గుండు నరసింహ.

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బీర్లా ఫౌండేషన్ చైర్మన్ బీర్లా అనిత ఐలయ్య గార్ల పెళ్లిరోజు సందర్భంగా సహృదయ అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రెటరీ గుండు నరసింహ గౌడ్. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదిగిరి గుట్ట మండల ఉపాధ్యక్షులు మైలార్ గూడెం ఉపసర్పంచ్ బండి అశోక్ గారు యాదగిరిగుట్ట టౌన్ ఉపాధ్యక్షులు కౌకుంట్ల బాల్ రెడ్డి గారు సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే జమాల్ చింతకింది రాజు నేత గోర్ల నరేష్ నేత షేక్ హుస్సేన్ ఆరే సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాల నమూనా విడుదల

**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** యాదగిరిగుట్ట పెద్దగుట్టపై రూ.43 కోట్లతో 15 ఎకరాల్లో నిర్మించనున్న వేద పాఠశాల భవన నమూనాలను ఆదివారం అధికారులు విడుదల చేశారుఈ పాఠశాలకు సీఎం రేవంత్‌రెడ్డి మే 23న భూమిపూజ చేశారు.









# వేణు ఉడుగుల చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్, గ్లిమ్స్ విడుదల







హైదరాబాద్, నేటిధాత్రి:
టాలీవుడ్‌లో మరో అందమైన గ్రామీణ ప్రేమకథ ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వస్, మౌనిక, దివ్య ప్రధాన పాత్రల్లో, ఎస్.ఎస్. వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'సింగిల్ రాజు'. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా టైటిల్ పోస్టర్, గ్లిమ్స్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి దర్శకుడు, నిర్మాత వేణు ఉడుగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్ పోస్టర్‌తో పాటు గ్లిమ్స్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. "ఎస్.ఎస్. వర్మ, విశ్వస్ ఇద్దరూ నాకు ఎంతో ఇష్టం. ఈ సినిమా కథ వినగానే చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. ఎంతో ధృఢ సంకల్పంతో ఈ సినిమాను ప్రారంభించారు. చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. చిత్ర యూనిట్ మొత్తం మంచి కష్టపడి పనిచేస్తోంది. ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.

దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ.. "వేణు ఉడుగుల అన్న సపోర్ట్ లేకపోతే ఈ సినిమా సాధ్యమయ్యేది కాదు. ఈ సినిమా కోసం నాకంటే ఎక్కువగా మా అమ్మానాన్నలు కష్టపడ్డారు. ప్రేక్షకులను తప్పకుండా అలరించే మంచి ఎంటర్‌టైనర్‌గా 'సింగిల్ రాజు' నిలుస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు.

## సాంకేతిక విభాగం:

దర్శకత్వం: ఎస్.ఎస్. వర్మ
పాటలు: గోరటి వెంకన్న, మిట్టపల్లి సురేందర్
ఛాయాగ్రహణం: సాయితేజ కుందారపు, నితీష్
ఎడిటింగ్: యునిక్ బొజ్జపల్లి
ప్రొడక్షన్ డిజైనర్: రాజ్ మామిడి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాఘవేందర్ వర్మ
సీఈఓ: శివ వర్మ సుంకరి
క్రియేటివ్ పబ్లిసిటీ: గణేష్ రత్నం
పీఆర్‌వో , డిజిటల్ : మమత రెడ్డి కాసం, అశోక్ దయ్యాల



హీరో విశ్వస్ మాట్లాడుతూ.. "దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మేము ఎంతో ఫ్యాషన్ తో చేస్తున్న సినిమా. విలేజ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు అక్కడ అందరూ సపోర్ట్ చేశారు. మా సినిమా ను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరుకుంటున్నాం." అని అన్నారు.

హీరోయిన్లు మౌనిక, దివ్య మాట్లాడుతూ.. మా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో జరిగే కథలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. డైరెక్టర్ కు థాంక్స్. టీమ్ అందరూ సపోర్ట్ చేశారు. అని అన్నారు. టైటిల్ లోగోలో కనిపిస్తున్న 'బ్రోకెన్ హార్ట్' ఎమోజీని బట్టి ఈ చిత్రం యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్టు తెలుస్తోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర విశేషాలను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించనుంది.

# పర్సెంటేజీల కోసం ఎగ్జిబిటర్ల ఆందోళన

## రంగంలోకి దిగిన మెగాస్టార్ చిరంజీవి



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో గత కొన్ని రోజులుగా నిర్మాతలు, సింగిల్ స్క్రీన్ థియేటర్ల యజమానుల మధ్య కొనసాగుతున్న వివాదం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. కలెక్షన్లలో వాటా పద్ధతి అయిన 'పర్సంటేజ్ విధానం' అంశంపై రెండు వర్గాల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చడంతో, పరిశ్రమలో పెద్దదిక్కుగా భావించే మెగాస్టార్ చిరంజీవి ఈ సమస్య పరిష్కారానికి స్వయంగా ముందుకు వచ్చారు. తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం ప్రతినిధులు చిరంజీవిని ఆయన నివాసంలో కలవనున్నట్లు సమాచారం.

ప్రస్తుతం మల్టీప్లెక్స్‌లలో కలెక్షన్ల ఆధారంగా పర్సంటేజ్ షేరింగ్ విధానం అమలులో ఉంది. అయితే సింగిల్ స్క్రీన్ థియేటర్ల విషయంలో మాత్రం పాత స్థిర అద్దె పద్ధతినే కొనసాగిస్తున్నారని ఎగ్జిబిటర్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఓటీటీ వేదికల ప్రభావం, విద్యుత్ ఛార్జీల పెరుగుదల, నిర్వహణ ఖర్చులు భారీగా పెరగడం వల్ల సింగిల్ స్క్రీన్ థియేటర్ల పరిస్థితి క్లిష్టంగా మారిందని వారు చెబుతున్నారు. సినిమా హిట్ అయినా, ఫ్లాప్ అయినా ఒకే స్థిర అద్దె చెల్లించాల్సి రావడం తమపై తీవ్ర ఆర్థిక భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అమలవుతున్న ఆదాయ భాగస్వామ్య విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ చిత్రం పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా విడుదల సమయంలోనే ఈ వివాదం మరింత వేడెక్కింది. 'పెద్ది' సినిమా నుంచే పర్సంటేజ్ విధానం అమలు చేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్ల సంఘం పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పరిశ్రమలో పెద్ద సమస్యలు వచ్చినప్పుడు ముందుండి స్పందించే వ్యక్తిగా చిరంజీవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈసారి



ఒకవైపు తన కుమారుడు రామ్ చరణ్ సినిమా విడుదల, మరోవైపు థియేటర్ల యజమానుల సమస్యలు ఉండటంతో ఆయన ఈ వివాదంలో జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది.




# నెట్‌ఫ్లిక్స్‌లో ధనుష్ 'కర'

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'కర' సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ అదిరిపోయే వార్త చెప్పింది.

థియేటర్లలో సందడి చేసిన ఈ చిత్రం ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే మే 28 నుంచి స్ట్రీమింగ్ ప్రారంభం కానుందనే వార్తలు వినిపించగా.. తాజాగా ఈ మూవీ భాషల విషయంలో కూడా అధికారిక స్పష్టత వచ్చింది.

కేవలం తమిళ ప్రేక్షకులకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులను దృష్టిలో పెట్టుకుని నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో అందుబాటులోకి తీసుకురానుంది.

తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో కూడా ఈ సినిమాను మే 28 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది.

దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ చిత్రంలో ధనుష్ 'కరస్వామి' అనే లోకల్ దొంగ పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో మరో డిఫరెంట్ క్యారెక్టర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు ప్రయత్నించారు.

సినిమా థియేటర్లలో విడుదలైనప్పుడు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినప్పటికీ.. ధనుష్ నటన, యాక్షన్ సన్నివేశాలు మంచి ప్రశంసలు అందుకున్నాయి.



# లక్కీ ఛార్మ్ త్రిష

## ముగ్గురు హీరోలకు బ్లాక్‌బస్టర్లు

సౌత్ ఇండస్ట్రీల్లో స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న త్రిష మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. వరుసగా కోలీవుడ్ స్టార్ హీరోల కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆమె భాగం కావడం ఇప్పుడు అభిమానుల మధ్య ఆసక్తికర చర్చకు దారితీసింది. దీంతో 'త్రిష లక్కీ ఛార్మ్' అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఇటీవల ఓ అభిమాని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ విపరీతంగా వైరల్ అయింది. ప్రముఖ హీరోలు అజిత్ కుమార్, విజయ్, సూర్య కెరీర్‌లలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో త్రిష హీరోయిన్‌గా నటించడాన్ని ప్రస్తావిస్తూ.. 'వారి బ్లాక్‌బస్టర్ విజయాల వెనుక త్రిష మ్యాజిక్ ఉంది' అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్టును త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ హార్ట్ గుర్తుతో స్పందించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో త్రిష నటించిన లియో సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రం 2023లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా రూ.600 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు తెలిపాయి. విజయ్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది నిలిచింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా భారీ విజయాన్ని అందుకుంది. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ రూపొందించిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో త్రిష కీలక పాత్రలో నటించింది. ఈ సినిమా రూ.248 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించి అజిత్ కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది.

కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న సూర్య.. కరుప్పు (తెలుగులో 'వీరభద్రుడు') సినిమాతో మళ్లీ విజయాన్ని అందుకున్నాడు. ఈ చిత్రంలో త్రిష లాయర్ ప్రీతి పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించినట్లు సమాచారం. ఈ మూడు సినిమాల్లో కూడా త్రిష హీరోయిన్‌గా కనిపించడంతో అభిమానులు ఆమెను 'లక్కీ ఛార్మ్' అంటూ ప్రశంసిస్తున్నారు.

ప్రస్తుతం త్రిష తెలుగులో చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తోంది. దర్శకుడు వశిష్ట మల్లిడి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఆమె అవని పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాపై కూడా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# కేన్ ఫెస్టివల్‌లో మెరిసిన ఐశ్వర్య

## ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కంగనా





ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా బాలీవుడ్ నటి ఐశ్వర్య రాయ్ తన ఫ్యాషన్ లుక్‌తో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిశారు. తన కుమార్తె ఆరాధ్యతో కలిసి రెడ్ కార్పెట్‌పై సందడి చేశారు.

అయితే ఐశ్వర్య లుక్‌పై నెట్టింట కొన్ని విమర్శలు ఎదురవుతున్నాయి. వీటిపై ఐష్ స్పందించనప్పటికీ.. నటి కంగనా రనౌత్ ట్రోలర్స్‌కు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.

"ఫ్యాషన్, స్టైల్ అనేది ఎవరికి నచ్చినట్లు వారు ఎంపిక చేసుకునేవి. ఈ విషయంలో ఏ మహిళ కూడా ఎవరికీ ఎలాంటి వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదు" అంటూ కంగనా పేర్కొన్నారు.

# రామాయణ్‌కు హన్స్ జిమ్మర్ సంగీతం అదనపు ఆకర్షణ

## రామాయణ విదేశీయులను కూడా ఆకర్షించడం ఖాయం




హిందీలో తెరకెక్కుతున్న ఇతిహాసం "రామాయణ"పై సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ అద్భుత కావ్యం ఇండియాకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకుంటుందని ఆయన అన్నారు.

ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్‌తో పాటు హాలీవుడ్ దిగ్గజ సంగీత దర్శకుడు హన్స్ జిమ్మర్ కూడా సంగీతం అందిస్తున్నారు.

"భారతీయ సంస్కృతికి సంబంధించిన గొప్ప చిత్రానికి మేమిద్దరం కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది. విదేశీయులు కూడా ఈ చిత్రాన్ని వీక్షిస్తారు. త్రీడీ విజువల్స్, సంగీతం ప్రేక్షకులను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి" అని రెహమాన్ పేర్కొన్నారు.

రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది.

ఇది మీ అసలు కంటెంట్‌ను చిన్నది చేయకుండా, స్పష్టమైన అక్షర/టైపింగ్ తప్పులు మాత్రమే సరిచేసిన ప్రింటింగ్-స్టైల్ కాపీ.

# పచ్చిగా తింటేనే మంచి





ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు అనేక రకాల కూరగాయలను డైట్‌లో భాగం చేసుకుంటారు. రకరకాల కూరలు వండుకొని తింటుంటారు. అయితే, వంట చేసేక్రమంలో.. కొన్ని కూరగాయల్లో పోషకాలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిని పచ్చిగా తినడవే మంచిదని సలహా ఇస్తున్నారు.

రెడ్ బెల్‌పెప్పర్‌లో విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది. అయితే, అధిక వేడికి గురైనప్పుడు ఇందులోని ఆస్కార్బిక్ ఆమ్లం స్థాయులు గణనీయంగా పడిపోతాయి. ఉడకబెట్టినా, ఆవిరి చేసినా.. పోషకాలన్నిటినీ కోల్పోతుంది.





అందుకే, రెడ్ బెల్‌పెప్పర్‌ను పచ్చిగా తిన్నప్పుడే.. ఇందులోని విటమిన్ సి గరిష్ఠస్థాయిలో లభిస్తుంది. ఇతర కెరోటినాయిడ్లు, పాలీఫెనాల్స్ కూడా శరీరానికి అందుతాయి. రెడ్ బెల్‌పెప్పర్స్‌ను సలాడ్ రూపంలో తీసుకోవడమే మంచిది.

బ్రొకోలీలో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, కీమోప్రొటెక్టివ్ లక్షణాలు కలిగిన 'మైరోసినేస్' అనే ఎంజైమ్ ఉంటుంది. అధిక వేడిలో ఈ ఎంజైవ్ నిష్క్రియంగా మారిపోతుంది. దాంతో, శరీరానికి బ్రొకోలీ సుగుణాలు అందకుండా పోతాయి. వండిన బ్రొకోలీతో పోలిస్తే.. పచ్చిదాంట్లోనే 10 రెట్లు ఎక్కువగా సల్ఫోరాఫేన్ అనే యాంటి ఆక్సిడెంట్ లభిస్తుంది.

వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లు, సల్ఫ్యూరిక్ సమ్మేళనాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలు అందిస్తాయి. అయితే, వెల్లుల్లిని వేడి చేయడం వల్ల.. ఇందులోని అల్లిసిన్, ఆర్గానోసల్ఫర్ సమ్మేళనాలు పాక్షికంగా నాశనం అవుతాయి. కాబట్టి వెల్లుల్లి పూర్తి ప్రయోజనాలు అందాలంటే.. దీనిని పచ్చిగా తినడమే మంచిది. అయితే, పచ్చి వెల్లుల్లి కొంతమందిలో కడుపుని చికాకు పెడుతుంది. కాబట్టి, తీసుకునే ముందు నిపుణులను సంప్రదించడం అవసరం.

ఎక్కువసేపు వేడి చేసినప్పుడు ఉల్లిపాయల్లోని క్వెర్సెటిన్, సల్ఫర్ సమ్మేళనాలు దెబ్బతింటాయి. సాధారణ వంట

# రోజులో డ్రై ఫ్రూట్స్ ను అసలు ఏ సమయంలో తినాలి..?

## ఎప్పుడు వీటిని తింటే మనకు ఎక్కువ మేలు జరుగుతుంది..?



మనల్ని అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంచడం కోసం అనేక రకాల పోషకాహారాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో డ్రై ఫ్రూట్స్ కూడా ఒకటి. కిస్మిస్‌లు, అంజీర్, ఆలుబుఖర వంటివి డ్రై ఫ్రూట్స్ జాబితాకు చెందుతాయి. అంజీర్, ఆలుబుఖరతోపాటు యాప్రికాట్స్ కూడా మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో అందుబాటులో ఉన్నాయి. ఇవే కాకుండా ఇంకా అనేక డ్రై ఫ్రూట్స్‌ను చాలా మంది తింటుంటారు. డ్రై ఫ్రూట్స్‌ను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. పలు వ్యాధులను నయం చేయడంలోనూ డ్రై ఫ్రూట్స్ మనకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను రోజులో అసలు ఏ సమయంలో తినాలి..? ఎప్పుడు వీటిని తింటే మనకు అధిక శాతం లాభాలు కలుగుతాయి..? అని చాలా మందికి ప్రశ్నలు తలెత్తుతుంటాయి. ఇక ఇందుకు పోషకాహార నిపుణులు సమాధానాలు చెబుతున్నారు.

### ఏ సమయంలో తినాలి..?

డ్రై ఫ్రూట్స్ లలో మన శరీరానికి కావల్సిన పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, బి కాంప్లెక్స్, సితోపాటు పొటాషియం, మెగ్నిషియం, జింక్ వంటి మినరల్స్‌ను మనం డ్రై ఫ్రూట్స్ ద్వారా పొందవచ్చు. ఈ క్రమంలో ఈ పోషకాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు సహాయం చేస్తాయి. అయితే డ్రై ఫ్రూట్స్ ను ఉదయం తింటేనే అధిక మొత్తంలో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం వీటిని బ్రేక్ ఫాస్ట్ తోపాటు కలిపి తీసుకోవాలని సూచిస్తున్నారు. దీని వల్ల అధిక మొత్తంలో పోషకాలు, ఆరోగ్యకర ప్రయోజనాలను పొందవచ్చని వారు అంటున్నారు.

### రోజంతా యాక్టివ్‌గా..

రాత్రంతా మన శరీరానికి ఎలాంటి ఆహారం లభించదు. సుమారుగా 10 నుంచి 14 గంటల పాటు శరీరం ఉపవాస దశలో ఉంటుంది. కనుక ఉదయం పూట శరీరానికి పెద్ద ఎత్తున శక్తి అవసరం అవుతుంది. ఈ క్రమంలో డ్రై ఫ్రూట్స్ ను తినడం వల్ల ఆ శక్తిని చాలా వరకు భర్తీ చేయవచ్చు. పైగా ఉదయం నుంచి మనం పనుల్లో యాక్టివ్‌గా ఉంటాం. కొందరు శారీరక శ్రమ కూడా చేస్తుంటారు. కనుక ఉదయం మన శరీరానికి శక్తి అధికంగా అవసరం అవుతుంది. ఇలాంటి సమయంలో డ్రై ఫ్రూట్స్ ను తింటే కావల్సినంత శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. కనుక డ్రై ఫ్రూట్స్ ను ఉదయం పూట తింటేనే మంచిదని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

### ఇలా కూడా చేయవచ్చు..

అయితే ఉదయం పూట డ్రై ఫ్రూట్స్ ను తినేంత సమయం లేదని భావిస్తే వాటిని మీరు బాక్స్ లో పెట్టుకుని ఆఫీస్‌కు తీసుకెళ్లి తరువాత తినవచ్చు. ఇక అలా కూడా వీలు కావడం లేదని అనుకుంటే సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలో తినాలి. కానీ ఆ సమయంలో మనకు పెద్దగా శక్తి అవసరం ఉండదు. కనుక డ్రై ఫ్రూట్స్ ను మోతాదుకు కాస్త తక్కువగా తినాలి. ఇలా డ్రై ఫ్రూట్స్ ను తింటే మన శరీరంలో శక్తి స్థాయిలు ఎల్లప్పుడూ అధికంగానే ఉంటాయి. దీంతో నీరసం, అలసట అసలు రావు. ఉత్సాహంగా ఉండి చురుగ్గా పనిచేస్తారు. డ్రై ఫ్రూట్స్ ను ఇలా తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# రోజూ ఈ ఆహారాలను తినండి..

## మీ జుట్టు వేగంగా పెరుగుతుంది.. జుట్టు అసలు రాలదు..

ప్రస్తుతం చాలా మంది అనేక రకాల జుట్టు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వాటిల్లో జుట్టు రాలడం కూడా ఒకటి. జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. థైరాయిడ్, ఒత్తిడి, ఆందోళన, కాలుష్యం, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, మందులను అధికంగా వాడడం వంటి వాటితోపాటు పోషకాహార లోపం వల్ల కూడా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది సరైన ఆహారాలను తినడం లేదు. బయటి ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారు. దీని కారణంగా చాలా మందిలో పోషకాహార లోపం సమస్య తలెత్తుతోంది. ఇది జుట్టు రాలేందుకు కారణం అవుతోంది. అయితే రోజూ మనం తినే ఆహారాల విషయంలో పలు మార్పులు చేసుకుంటే జుట్టు రాలే సమస్యను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. మనం తినే ఆహారాలే మన జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తాయి. కనుక పోషకాలు ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది.

### ఆకుకూరలు..

జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణం మన శరీరంలో తగినంత మోతాదులో మినరల్స్ లేకపోవడమే అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫోలేట్, ఐరన్‌తోపాటు విటమిన్లు ఎ, సి తక్కువగా ఉండడం లేదా లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కనుక ఈ పోషకాలు మనకు లభించేలా చూసుకోవాలి. ఇందుకు గాను రోజూ పాలకూర జ్యూస్‌ను తాగాలి. పాలకూరలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, క్యాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. కనుక రోజూ పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా ఈ చెక్కను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దీని వల్ల కేవలం జుట్టు పెరగడమే కాకుండా షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

### గింజలు, విత్తనాలు..

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే గింజలు, విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, జీడిపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. అలాగే గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ గింజలు, విత్తనాల్లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జుట్టును సంరక్షిస్తుంది. శిరోజాలు పెరిగేలా చేస్తుంది. అలాగే సోయాబీన్ ఉత్పత్తులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. సోయా టోఫు, సోయా పాలు, సోయా గింజలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే క్యాల్షియం, ఐరన్, ఇతర పోషకాలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

### కోడిగుడ్లు, చేపలు..

రోజూ ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి బయోటిన్ అధికంగా లభిస్తుంది. ఇది జుట్టు



ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కోడిగుడ్లలో ప్రోటీన్లు, జింక్, సెలీనియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కూడా శిరోజాలను సంరక్షిస్తాయి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్ డి ఉంటాయి. ఇవన్నీ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అన్ని పోషకాలు లభించి ఆరోగ్యంగా ఉంటారు. ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

# మీ కనుబొమ్మలు ఒత్తుగా పెరిగి అందంగా కనిపించాలా..?


ముఖం అందంగా కనిపించడంలో కనుబొమ్మలు ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. అందమైన, వత్తుగా ఉండే కనుబొమ్మలు ముఖ అందాన్ని పెంచడంలోనే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. కనుబొమ్మలు అందంగా కనిపించడానికి స్త్రీలు ఎంతో ఖర్చు చేస్తారని కూడా చెప్పవచ్చు. అయితే కొందరిలో కనుబొమ్మలు చాలా పలుచగా ఉంటాయి. దీంతో వారు ఆత్మనూన్యత భావనకు గురి అవుతూ ఉంటారు. అలాంటి వారు ఇప్పుడు చెప్పే కొన్ని రకాల ఇంటి చిట్కాలను పాటించడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా, నల్లగా, అందంగా తయారవుతాయి. కనుబొమ్మల అందాన్ని మెరుగుపరిచే చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఆముదం నూనె..

కనుబొమ్మలు పలుచగా ఉన్న వారు రోజూ వాటిపై ఆముదం నూనెను రాయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఆముదం నూనెలో విటమిన్లు, ప్రోటీన్లు, కొవ్వు ఆమ్లాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది కుదుళ్లు వేగంగా, నల్లగా పెరిగేలా ప్రోత్సహిస్తుంది. దూది లేదా సున్నితమైన బ్రష్ తో రోజూ కనుబొమ్మలపై ఆముదం నూనెను రాయడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా పెరుగుతాయి. అలాగే ఉల్లిపాయలల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఉల్లిపాయ రసాన్ని రోజూ రెండుసార్లు కనుబొమ్మలపై రాసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల కనుబొమ్మలు అందంగా తయారవుతాయి.

### కలబంద..

కలబంద ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను, సౌందర్య ప్రయోజనాలను అందిస్తుందన్న సంగతి మనకు తెలిసిందే.



దీనిలో విటమిన్లు. ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయి. తాజా కలబంద జెల్ ను కనుబొమ్మలపై రాసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచి తరువాత శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ రెండు సార్లు చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అదేవిధంగా కొబ్బరి నూనెలో లారిక్ ఆమ్లాలు, విటమిన్లు. ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి. ఇది అందరి ఇండ్లల్లోనూ ఉంటుంది. జుట్టు పెరుగుదలకు, ఆరోగ్యానికి ఇది ఎంతో తోడ్పడుతుంది. రోజూ రాత్రి పడుకునే ముందు కనుబొమ్మలపై కొబ్బరి నూనెను రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల కనుబొమ్మలు ఒత్తుగా, నల్లగా పెరుగుతాయి.

### రోజ్‌మేరీ నూనె..

రోజ్‌మేరీ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వెంట్రుకలకు రక్తప్రసరణను పెంచి అవి వేగంగా పెరిగేలా చేయడంలో తోడ్పడతాయి. కొబ్బరి నూనెలో రోజ్‌మేరీ నూనెను కలిపి కనుబొమ్మలపై సున్నితంగా రాసి మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల కొన్ని వారాల్లోనే చక్కటి ఫలితాలను పొందవచ్చు.

# కేవలం చపాతీలు మాత్రమే కాదు.. ఈ రొట్టెలను కూడా తరచూ తినండి.. అనేక లాభాలు కలుగుతాయి..!

చపాతీలు.. ఈ పేరు చెప్పగానే మనకు గోధుమ పిండితో చేసే చపాతీలే గుర్తుకు వస్తాయి. చాలా మంది ఈ పిండితోనే చపాతీలను తయారు చేసి తింటారు. చపాతీలు వాస్తవానికి ఎంతో రుచిగా ఉంటాయి. ఏ కూరతో అయినా సరే తినవచ్చు. అధిక బరువు తగ్గాలని చూసేవారు, షుగర్ ఉన్నవారు, ఇతర అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులు ఉన్నవారు రాత్రి పూట అన్నం మానేసి చపాతీలను తింటుండడం మనం చూస్తూనే ఉంటాం. అయితే నిజానికి చపాతీలను కేవలం గోధుమ పిండితోనేకాదు, పలు ఇతర చిరుధాన్యాలకు చెందిన పిండిలతోనూ తయారు చేయవచ్చు. అవి కూడా ఎంతో రుచిగా ఉంటాయి. ఆయా పిండిలతో తయారు చేసే చపాతీలను రాత్రి పూట తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ కేవలం గోధుమ పిండితోనే కాకుండా వివిధ రకా చిరు ధాన్యాలతోనూ పిండి తయారు చేసి దాంతో చపాతీలను తయారు చేసి తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి. అనేక రకాల పోషకాలను పొందవచ్చు. ఇవి మనల్ని రోగాల నుంచి రక్షిస్తాయి.

### జొన్న రొట్టెలు..

పూర్వం చాలా మంది జొన్న పిండితో రొట్టెలను తయారు చేసే తినేవారు. కానీ ఇప్పుడు ఇలా తినడం తగ్గించేశారు. ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్న కొందరు మాత్రం ప్రస్తుతం జొన్న రొట్టెలను తింటున్నారు. జొన్నలను పిండిగా మార్చి వాటితో రొట్టెలను తయారు చేసి రోజూ తింటే అనేక లాభాలు కలుగుతాయి. షుగర్ ఉన్నవారికి ఈ రొట్టెలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బరువు తగ్గేందుకు కూడా సహాయం చేస్తాయి. జొన్నల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. జొన్నల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే ఫైబర్ కారణంగా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా జొన్న రొట్టెలతో లాభాలను పొందవచ్చు.

### రాగి రొట్టెలు..

ఇక రాగులతోనూ రొట్టెలను తయారు చేసి తినవచ్చు. రాగి పిండితో వీటిని తయారు చేస్తారు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. రాగి రొట్టెలను తినడం వల్ల క్యాల్షియం అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది దంతాలు, ఎముకలను దృఢంగా



మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. రాగి రొట్టెలను తింటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. మనల్ని యాక్టివ్‌గా ఉండేలా చేస్తాయి. ఉత్సాహంగా ఉంటాము. చురుగ్గా పనిచేస్తాము. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. రాగుల్లో ఉండే మెగ్నిషియం కారణంగా కండరాలు ప్రశాంతంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. అలాగే రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇలా రాగి రొట్టెలతో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### సజ్జ రొట్టెలు..

ఇక రాత్రి పూట తినాల్సిన రొట్టెల్లో సజ్జ రొట్టెలు కూడా ఒకటి. సజ్జలను పిండి మార్చి దాంతో రొట్టెలను తయారు చేయవచ్చు. ఇవి కూడా ఎంతో రుచిగా ఉంటాయి. అనేక లాభాలను అందిస్తాయి. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నవారు ఇతర రొట్టెల కన్నా సజ్జ రొట్టెలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. సజ్జల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. పైగా వీటిల్లో ఫైబర్ ఉంటుంది. కనుక ఈ రొట్టెలను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇక సజ్జల్లో ఐరన్ అధికంగా ఉంటుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే బరువు తగ్గాలనుకునే వారు రోజూ ఈ రొట్టెలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ విధంగా సజ్జ రొట్టెలు మనకు మేలు చేస్తాయి. ఇలా రోజూ కేవలం గోధుమ పిండితో చేసే చపాతీలను మాత్రమే కాకుండా, రోజుకో రకం రొట్టెలను తింటుండాలి. దీంతో అన్ని రకాల పోషకాలు లభిస్తాయి. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# రోజూ ఉదయం పూట 10 నిమిషాల పాటు యోగా చేస్తే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను తగ్గించుకోవడానికి మనం అనేక రకాల వ్యాయామాలు చేస్తూ ఉంటాము. ఇలాంటి వ్యాయామాలల్లో యోగా కూడా ఒకటి. యోగాను ఎవరైనా కూడా చాలా సులభంగా చేయవచ్చు. చిన్న వయసు నుండే పిల్లలకు యోగా చేయడం నేర్పించడం వల్ల వారి ఆరోగ్యంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. రోజూ యోగా చేయడం వల్ల మనకు ఎంతో మేలు కలుగుతుంది. ఈ విషయాలను యోగా నిపుణులు తెలియజేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### రీసెట్ బటన్‌లాగా..


ఉదయం చేసే ఈ యోగా మనకు ఒక రీసెట్ బటన్ లాగా పనిచేస్తుంది. రోజంతా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. పది నిమిషాల పాటు యోగా, శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల శరీరం స్థిరంగా ఉంటుంది. మనసు తేలికగా ఉంటుంది. సరళమైన శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు మెరుగుపడతాయి. దీంతో శరీర శక్తి స్థాయిలు పెరుగుతాయి. అలాగే రాత్రంతా నిద్రపోవడం వల్ల కండరాలు బిగుతుగా తయారవుతాయి. శరీరం నొప్పులుగా అనిపిస్తుంది. అలాంటి వారు ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శరీర నొప్పులు తగ్గుతాయి. రోజూ యోగా చేయడం, సులభమైన ఆసనాలు వేయడం వల్ల మానసికంగా ఉత్సాహంగా తయారవుతారు. సులభంగా నిర్ణయాలు తీసుకోగలుగుతారు. మెదడు పదునుగా తయారవుతుంది.

### ఒత్తిడి హార్మోన్లు..

అంతేకాకుండా ఉదయం పూట ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ శరీరంలో ఎక్కువగా ఉంటుంది. రోజూ ఉదయం యోగా చేయడం వల్ల ఈ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. శరీరం, మనసు ప్రశాంతంగా ఉంటాయి. రోజూ యోగా చేయడం, శరీరాన్ని వంచడం వంటి కొన్ని ఆసనాలు వేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోజంతా అసౌకర్యం లేకుండా ఉంటుంది.

### వెన్నెముక ఆరోగ్యానికి..

ఉదయం పూట యోగా చేయడం వల్ల వెన్నెముక ఆరోగ్యం మెరుగుపడుతుంది. కూర్చోవడం, నడవడం వంటివి మరింత సహజంగా అనిపిస్తాయి. అలాగే ప్లాంట్ లేదా బోట్ వంటి భంగిమలు చేయడం వల్ల నడుము కింద భాగం ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోజూ యోగా చేయడం వల్ల భాగోద్వేగాలు అదుపులో ఉంటాయి. 10 నిమిషాల పాటు యోగా చేయడం వల్ల త్వరగా స్పందించే గుణం తగ్గుతుంది. దీంతో కోపం, ఆందోళన వంటివి తగ్గి ప్రశాంతంగా ఆలోచించే గుణం పెరుగుతుంది. ఈ విధంగా యోగా మన శరీర ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని



## నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ నాయకుల బాగోతాలు ఎపిసోడ్-1





### అస్మదీయులే అసలు దొంగలు!?

# కామారెడ్డిలో కారును ముంచింది గంపేనా!?

- అపోహలు అనర్థాలకు దారితీస్తాయని చెప్పడానికి కామారెడ్డి నిదర్శనం.
- చరిత్ర లో పగవాడికి కంటే పక్కనున్న వారే వెన్నుపోటు పొడుస్తారానే దానికి నిదర్శనం.






- కామారెడ్డి నుంచి కేసీఆర్ గెలిస్తే తన చేతుల్లోంచి కామారెడ్డి పోతుందని బయపడిన గంప గోవర్ధన్?
- మళ్ళీ ఎమ్మెల్యే గా జీవితంలో అవకాశం రాదని బయపడిన గోవర్ధన్?
- కేసీఆర్ గెలిస్తే ఆ సీటు కవితకు ఇస్తారని జరిగిన ప్రచారం?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- సీఎం. రేవంత్ రెడ్డి పోటీ చేయడంతో ప్రచారం మానుకున్న గోవర్ధన్?
- పార్టీ ఇచ్చిన ఫండ్ కూడా ఖర్చు చేయలేదని నాయకుల ఆగ్రహం?
- బహిరంగానే అప్పుడే నిలదీసిన కార్యకర్తలు?
- ఆ విషయాలు వెలుగులోకి రాకుండా జాగ్రత్త పడిన గోవర్ధన్?

## "నేటిధాత్రి, డి ప్యాక్" సంయుక్త సర్వేలో నియోజకవర్గాల వారీగా "బీఆర్ఎస్" ఓటమిపై వెలుగు చూస్తున్న సంచలన నిజాలు వరుసగా మీ "నేటిధాత్రి"లో

హైదరాబాద్, నేటిధాత్రి:

అవకాశ వాదలు లేకుండా రాజకీయాలుండవు. రాజకీయాల్లో అవకాశ వాదులు లేకుండా సాగవు. ఇవి రెండు పెనవేసుకున్న బందాల లాంటవి. అందుకే ఎంత పెద్ద వ్యూకర్తలైనా సరే బలౌతుంటారు. నమ్మకమనేది రాజకీయాల్లో ఎంత విశ్వసనీయతను కనిపిస్తుందో.. అవకాశ వాదం కూడా అంతే అపనమ్మకాన్ని చూపిస్తుంది. అప్పటి వరకు ఎవరూ అంచనా వేయలేరు. రాజకీయాల్లో ప్రతి ఒక్కరినీ నమ్మాలి. ఆ నమ్మకమే అయిన వారిని దూరం చేస్తుంది. కాని వారిని దగ్గర చేస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్ నమ్మిన వాళ్లందరూ ఆయనను ముంచిన వారే. కాని ఆయన వల్లనే మునిగిపోయామని ప్రచారం చేసిన వాళ్లే. ఎంతో నమ్మితే తప్ప మోసం చేయలేరనేది రాజకీయాల్లో అనేక రుజువులున్నాయి. ఉద్యమ కాలంలో నమ్మి అందలమెక్కిస్తే, పదవులు అందిస్తే చివరకు కేసిఆర్‌నే వెన్నుపోటు పొడిచిన వారి లిస్టు చాంతాడంత వుంటుంది. అలా ఆయన నమ్మిన నాయకులు పరాయి పార్టీలకు కోవర్టులుగా పనిచేసిన వాళ్లు ఎంతో మంది వున్నారు. నీడ కోసం కేసిఆర్ పంచన చేరి, సేద దీరి వెళ్లిపోయిన అవకాశ వాదులు చాలా మందే వున్నారు. ఇప్పటికీ అలా రాజకీయాల్లో వున్నవారున్నారు. రాజకీయంగా కేసిఆర్‌ను మోసం చేసి, తెరమరుగైన వారున్నారు. తమకు అన్యాయం జరిగిందని వాళ్లే గగ్గోలు పెట్టిన సందర్భాలున్నాయి. అయినా అందర్నీ నమ్మడం కేసిఆర్ బలహీనత. ఆ నమ్మకాన్ని వమ్ము చేయడం నాయకులు నేర్చుకునకున్న రాజకీయ మనుగడ. కాకపోతే ఎంత మంది వచ్చినా, వెళ్లినా ఒకే ఒక్కడుగా నిలిచిన ఏకైక నాయకుడు కేసిఆర్. అలాంటి కేసిఆర్‌ను కూడా ఓడించాలన్న ఆలోచన చేసిన నియోజకవర్గం కామారెడ్డి. ఈ మాట చెప్పకపోతే భవిష్యత్తు రాజకీయాల మీద ప్రజలకు కూడా నమ్మకం పోతుంది. గత ఎన్నికల్లో కేసిఆర్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలనుకున్నారు. అటు గజ్వేల్, ఇటు కామారెడ్డి నియోజకవర్గాలను ఎంచుకున్నారు. ఆ ఆలోచన ఆనాడు కేసిఆర్ ఎందుకు చేశారన్నది ఆయనకు తప్ప మరొకరికి తెలియదు. కాని ఆ ఆలోచనే ఆయన రాజకీయ జీవితంలో ఓటమిని తెచ్చిపెట్టింది. కేసిఆర్ నమ్ముకున్న నాయకులే మరోసారి కేసిఆర్‌కు ఓటమిని తెచ్చిపెట్టారు. ఇది ముమ్మాటికీ నిజమని సాక్ష్యాత్తు ఆ నియోజకవర్గ ప్రజలే అంటున్నారు. గజ్వేల్‌లో కేసిఆర్‌కు వ్యతిరేకంగా ఈటెల రాజేందర్ నిలబడినా 25వేల మెజార్టీతో గెలిచిన కేసిఆర్, కామారెడ్డిలో ఓడిపోవడం అనేది ఆశ్చర్యానికి గురిచేసింది. కాని దాని వెకనాల చాలా మతలబు వుంది. కామారెడ్డిలో తన సీటును త్యాగం చేస్తున్నట్లు నటించిన అక్కడి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తెరచాటు రాజకీయం ప్రజలు, పార్టీ కార్యకర్తలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. అందుకే కేసిఆర్ లాంటి నాయకుడు ఓటమి పాలయ్యారు. నిజం చెప్పాలంటే కామారెడ్డిలో కాంగ్రెస్ ఓట్లు కాంగ్రెస్‌కు పడ్డాయి. కాని బిఆర్ఎస్ ఓట్లు కేసిఆర్‌కు పడలేదు. కామారెడ్డిలో ఉనికిలో కూడా లేని బిజేపి గెలించింది. అంటే అక్కడ బిఆర్ఎస్ ఓట్లన్నీ బిజేపి పడేలా రాజకీయం సాగింది. కేసిఆర్ ఓడిపోతారని ఎవరూ అనుకోలేదు. కేసిఆర్‌ను ఓడించేందుకు తెరవెనుక రాజకీయం బలంగా సాగుతుందని కూడా ఎవరూ అంచనా వేయలేకపోయారు. కాని అక్కడి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తన రాజకీయాన్ని ఉపయోగించారు? సహజంగా ఏ ఎమ్మెల్యే అయినా తన సీటు కోల్పోవాలని చూడరు. తన రాజకీయ భవిష్తును తానే సమాధి చేసుకోవాలనుకోరు. కాకపోతే కేసిఆర్ గెలిస్తే తన రాజకీయ భవిష్యత్తు మరింత ఉన్నతంగా వుంటుందని మాత్రం గంప గోవర్ధన్ ఆలోంచలేదు. రెండు సీట్లలో పోటీ చేసిన కేసిఆర్ కామారెడ్డిలో గెలిస్తే, ఆ సీటును కవితకు ఇస్తారనే అనుమానం గంప గోవర్ధన్‌లో మొదలైంది. అదే కేసిఆర్ ఓటమికి కారణమైంది. కవిత భవిష్యత్తులో పార్టీని వీడే పరిస్థితి వస్తుందని ఆయన ఊహించలేదు. పైగా తన సీటును తనేకే ఇస్తారన్న నమ్మకం గంపకు లేకుండాపోవచ్చు. ఏదైనా కామారెడ్డి ఎప్పటికైనా తన చేతుల్లోనే వుండాలంటే కేసిఆర్ ఓటమి కావడమొక్కటే శరణ్యమని గంప భావించినట్లున్నారు. ఇక్కడ అనేక విషయాలు అంతర్లీనంగా వున్నాయి. కేసిఆర్ గెలిస్తే ఆ సీటు తనకు దక్కదేమో అన్న అనుమానంతోపాటు, ఒక వేళ సిఎం. రేవంత్‌రెడ్డి గెలిస్తే, కూడా తనకు దక్కే అవకాశాలు మరింత దూరమౌతాయనుకున్నారు. సిఎం. రేవంత్‌రెడ్డి కూడా ఆ ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేశారు. కామారెడ్డిలో ఒక వేళ గెల్చినా, ఆ సీటును వదలుకొని షబ్బీర్ అలీకి ఇస్తారని ఊహించి నట్లున్నారు. కాంగ్రెస్ గెలిస్తే సిఎం. రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తే షబ్బీర్ గెలిచి మంత్రి అవుతారు. గంప రాజకీయం అలా కూడా అర్ధాంతరంగా ముగిసిపోతుందని అంచనా వేసుకున్నట్లున్నారు. అందుకే గంప గోవర్ధన్ తెరవెనుక బిజేపికి సహకరించారన్న ఆరోపణలు ఆనాటి నుంచే వున్నాయి. ఆ సమయంలోనే కొంత మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ అనుమానం వ్యక్తం చేశారు. కాని కేసిఆర్ గుడ్డిగా గంప గోవర్ధన్‌ను నమ్మారు. కాని గంప మాత్రం కేసిఆర్‌ను నమ్మలేదు. ఆ సమయంలో కవిత కూడా కామారెడ్డిలో ప్రచారం చేయడం వంటివి గంప గోవర్ధన్‌లో మరింత ఆందోళనకు దారి తీసినట్లుంది. కేసిఆర్ గెలిచినా, సిఎం.రేవంత్ రెడ్డి గెలిచిన ఇక తన రాజకీయ జీవితానికి తానే చరమ గీతం పాడుకున్నట్లౌవు తందని అంచనా గంప గోవర్ధన్ రాజకీయం రచించారు. బిజేపి గెలుపుకు పరోక్ష మద్దతు పలికారని విమర్శలు వున్నాయి. తెలంగాణలో గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లల అభివృద్ధి తర్వాత ప్రధానంగా చెప్పుకునే నియోజకవర్గం ఏదైనా వుందంటే అది కామారెడ్డి. ఆ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇతోదిక నిధులు కేసిఆర్ ఇచ్చారు. పైగా ఆ నియోజకవర్గంలో వున్న కొంతమంది బిఆర్ఎస్ అభిమానులు కూడా కేసిఆర్ మీద ప్రేమతో స్వచ్ఛంధగా కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అలా కామారెడ్డి మరింతగా గుర్తింపు పొందింది. నియోజకవర్గాల అభివృద్ధిలో రోల్ మోడలైంది. అలాంటి నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఓడిపోవడం పెద్ద విచిత్రం. అందులోనూ కేసిఆర్ ఓటమి పాలవ్వడం అంటే మరీ విచిత్రం. గంప చేసిన అనుభవ రాజకీయం కేసిఆర్ కూడా ఓడిపోయేలా చేసింది. ఆ సమయంలో ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన ఫండ్ కూడా ప్రజలకు చేరలేదు. కార్యకర్తల చేతికి అందలేదు అనేది ఆరోపణలున్నాయి. కేసిఆర్ ఎంతో నమ్మకంగా అన్ని బాధ్యతలు గంప గోవర్ధన్‌రెడ్డికే అప్పగించారు. ఒక వేళ గెలిచినా గంపనే మళ్లీ ఎన్నికల్లో నిలబెట్టాలనే కేసిఆర్ చూశారు. కాని గంప గోవర్ధన్ మాత్రం అపోహ పడ్డారు. తనకు ఇవ్వరేమో అన్న అనుమానంతో ఆయన పనిచేయలేదన్నది కామారెడ్డి నియోజకవర్గ నాయకులు చెబుతున్న మాట. అలా కేసిఆర్ ఓటమికే కారణమైన గంపను కేసిఆర్ ఇంకా నమ్మడం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నచ్చడం లేదు. తాము పడిన శ్రమనంతా గంప గోవర్ధన్ గంగలో కలిపారన్న ఆవేదన వారిలో వుంది. ఈ విషయాలు కేసిఆర్ దాకా చేరకుండా గంప గోవర్ధన్ ఎంతో జాగ్రత్త తీసుకుంటూ వస్తున్నారు. కాని క్షేత్ర స్ధాయిలో జరిగిన సంగతులు తెలియకుండాపో తున్నాయని అంటున్నారు. పార్టీ కోసం గంప కన్నా ఎక్కువ పనిచేసిన వారు ఎంతో మంది నాయకులు కామారెడ్డిలో వున్నారు. వారి నమ్మకాన్ని కూడా గంప వమ్ముచేశారు. కేసిఆర్ మీద వున్న అభిమానంతో గంపకు అనేక విషయాల్లో సహకరిస్తూ వచ్చారు. కాని గంప అంత స్వార్ధ రాజకీయా నికి ఒడిగడతాడని వాళ్లు కూడా ఊహించలేదు. కాని ఎన్నికల సమయంలో వారికి అనేక విషయాలు తెలిసినా, మౌనంగా వుండిపోవాల్సి వచ్చిందని వాపోతున్నారు. అలా కేసిఆర్ ఓటమికి కారణమైన గంపానే ఇంకా కేసిఆర్ నెత్తిన పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ మళ్లీ వచ్చే ఎన్నికల్లో గంపకు టికెట్ ఇస్తే, పార్టీని భ్రష్టు పట్టిస్తారని అంటున్నారు. గంప చేసిన రాజకీయాలను ప్రశ్నించే వారికి గుర్తింపు లేకుండా చేస్తారని కూడా అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచిన గంప బిజేపితో దోస్తానా పార్లమెంటు ఎన్నికల దాకా సాగిందని అంటున్నారు. అలా పార్టీ ఓటమికి కారణమైన గంపకు ఇంకా ప్రాదాన్యత నివ్వడం అంటే వచ్చే ఎన్నికల్లో పార్టీ చేజేతులా కోల్పోవడమే అవుతుందంటున్నారు. కామారెడ్డిలో ఉనికి లేని బిజేపికి బలం పెరగడానికి, గెలవడానికి కారణమైన గంపను దూరం పెట్టడమే మేలన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమౌతోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999